# ఆతతాయి

పిల్లలూ - ఆతతాయి అనే పదానికి అర్థం తెలుసా మీకు ? ఆతతాయి అంటే చంపడానికి ఉద్యుక్తుడు అయిన వాడు అని. మరి ఆతతాయిలు ఎన్ని రకాలో చూద్దామా ఇప్పుడు ?

- అగ్నిదుడు
- గరదుడు
- శస్త్రపాణి
- ధనాపహుడు
- క్షేత్రాపహారి
- దారాపహారి

వీళ్ళ నామ విశేషాలు , సంగతులు చూద్దాము ఇప్పుడు

**అగ్నిదుడు** - ఈ ఆతతాయి , నిప్పును ఉపయోగించి చంపడానికి పూనుకున్న వాడు. ఉదాహరణకి మహాభారతం తీసుకుంటే పాండవుల లక్క ఇల్లు కాల్చిన వాళ్ళు "అగ్నిదులు" అన్న మాట.

**గరదుడు** - విషాన్ని ఉపయోగించి చంపడానికి పూనుకున్నవాడు.ఉదాహరణకి మహాభారతం తీసుకుంటే భీమసేనుడికి విషం పెట్టి చంపడానికి ప్రయత్నించిన వాళ్ళు అన్న మాట.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

శస్త్ర పాణి - ఆయుధాలు ఉపయోగించి చంపడానికి పూనుకున్నవాడు.

ధనాపహుడు - ధనం, ఐశ్వర్యం కాజేసేవాడు

క్షేత్రాపహారి - రాజ్యం, ఆస్తి కాజేసేవాడు

దారాపహారి - వేరొకరి భార్యని అపహరించువాడు.

అదర్రా పిల్లలూ ఆతతాయిల కథ

Keywords: Aatataayi, AtatAyi, agniduDu, garaduDu, SastrapANi, dhanApahuDu, kshEtrApahAri, dArApahAri, bhIma sEnuDu, pAnDavulu, lakka illu



PDF created with pdfFactory trial version www.pdffactory.com